Acc Nos 74887

పర్జన్యము

గ్రంథకర్త :

కవికోకిల, కవితావిశారద.

జ్ఞానానందకవి.

తొలికూర్పు

Acc No: 79487

894.8181
JMA

విళంబి ఫాల్గుణము

మూల్యము ఒకరూపాయి

ముద్రణ – జార్జిప్రెస్, కాకినాడ – 1959.

ప్రచురణ :
శ్రీమతి సుగుణమణి జ్ఞానానందకవి.

భూమిక

సాహితీబంధువులారా !

నా పాఞ్చజన్యము ఘోషించినది. 'ప్రభంజనము' హోరెత్తించినది. ఇక నీపర్జన్యమేమి సేయునో?

క్షుభితమానవభువనములో స్వైరవిహారము సాగించుచున్న కటికదరిద్రదేవతా ప్రచండధాటికాగలేక, తూగలేక, సోలి తూలి సంతతగ్లానిచే నీరసిల్లిన మానవమహనీయమూర్తుల మహాక్రందన ధ్వానాలను సమాజప్రతినిధిగా కవి భగవంతునికి నివేదించిన, భావసంగ్రథన మీ 'పర్జన్యము'.

రసహీనుడైన కృతిభర్త మోసమువలన చితికిపోయిన కవి, ప్రజారాజ్యములో కడగండ్లు పడుచున్న గండుపేదల దీనాలాపములు, ధనమదాంధతను, భుజదర్పముసూపి నిక్కుచుండిన ధనేద్యులవల్లమాలిన యహంకార చిత్తప్రవృత్తులు, కార్మికజనముల దుర్భరజీవితాలు నివేదించి భవిష్యద్భారత రాజ్యలక్ష్మి పురోగమనస్థితి కెవ్విధమైన నిరోధములున్న వానిని తొలగించి ప్రపంచచరిత్రలో భారతజాతిప్రతిష్ఠ పరాకాష్ఠ చెందునటుల చేయవలెనని కవి దేవదేవునికి నివేదించును. తన్ని వేదన మీ 'పర్జన్యము'.

నిరాశానిస్పృహాగాఢధ్వాంతబంధుర జీవనములో మునిగిపోవుచున్న లక్షలాది భారతీయజనముల కనులార తిలకించిన

కవికి మనస్సుకలగి నలిగినది. ఏమిచేయును? నిస్సహాయుడు, నిట్టూర్పువిడిచినాడు. మానవజగత్తున కాధారభూతుడైన భగవంతుడు సాక్షాత్కరించినాడు. స్వార్థమైనను తనదేశమును రక్షింపమని విజ్ఞప్తిచేయ పెదవివిప్పినాడు. పెదవినుండి వెడలిన దయనీయము లైన పలుకులీ 'పర్జన్య' రూపము దాల్చినది.

ఈపర్జన్యము మహాంధ్రుల యనంతాభిమానముల జూఱగొనఁగలదని తలంతును.

జ్యోత్స్నాసద్మము,
1—3—59.

జ్ఞా నా నం ద క వి.

ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి
మాననీయ శ్రీ నీలము సంజీవరెడ్డిగారు.

అంకితము

దీక్షాకంకణమున్ ధరించి నిజమాతృక్ష్మా స్వతంత్రేచ్ఛాసం
రక్షారూఢమతిన్ మహోత్సుకత సంరంభింపగా బాపుజీ
అక్షయ్యంపువచస్సుఁ దేలిన విశాలాంధ్రక్ష్మాభాగ్యముల్
సాక్షాత్కారముఁ జెందు నీవలన శ్రీసంజీవరెడ్డ్యగ్రణీ!

అసహాయోన్యమదీన్యదాశయ మహాయజ్ఞమ్ముగుండాన, దూ
కి సుఖశ్రేణికి దూరమైయెడదలో గీల్కొన్న స్వేచ్ఛా సము
ల్లసితోద్భావనకున్ జోహారులిడి వాల్లభ్యమ్ముఁగన్నట్టి నీ
కు సుదీర్ఘాయువులన్ విరించి యిలనిచ్చున్ ముఖ్యమంత్రీశ్వరా!

నీదక్షత్వము సాటిలేనిదయి గాంధీప్రేమ సిద్ధాంతి వా
క్యాదర్శమ్మయి యీప్రజాప్రభుత మర్యాదాస్థమై మానవా
మోదస్థమ్మై నిలుచున్ నిరంతరము నీపుణ్యమ్ముపండెన్ యశః
పాథోధీ! తెలుగమ్మ నీబహుముఖప్రజ్ఞన్ బ్రశంసించెడిన్.

పొదలెనిచ్చట నసపోతరెడ్డి క్ష్మాప
ప్రాపున నెఱ్ఱన్న వాఙ్మయమ్ము

తిగిచె నిచ్చట కొమరగిరి రెడ్డీంద్రుని
కలమున నాటకగ్రంథ మొండు

విలిచె నిచ్చట ననవేమభూపాలుండు
కవిరాజ వాక్యవైఖరిని మెచ్చి
వినిచె నిచ్చోట వేమనయోగి ధార్మిక
భాష్యమ్ము భావి సంప్రవచనమ్ము

మున్ను రెడ్డివరులుఁ గొన్నట్టికీరితి
నిగ్గులోనఁ దులము తగ్గకుండ
పూర్వరెడ్డి నృపులవోలె మహాంధ్రమ్ము
నేలు నిన్ను, శుభము లేలు నిన్ను.

భుజియించితివి స్వీయ భువనస్వతంత్రమై
నలుగుచు బందికానాల బువ్వ
త్యజియించితివి స్వరాజ్య స్థాపనార్థమ్ము
సముదగ్ర సత్కళాశాల విద్య
సృజియించితివి మహాంధ్రికి వినూతనమైన
శుభలక్షణంబైన సోయగమ్ము
వెలిగించితివి తపస్విశ్రేష్ఠుఁడగు గాంధి
శాంత్యహింసల ధర్మసారదీప్తి
సవ్యఘణితినడర నడిపించితివి నీవు
ప్రాజ్యతరపు టాంధ్రరాజ్యరథము
మొక్కవోని నీదు మోహనాక్షరములు
నిలుచుగాక సతము తెలుగునేల.

గురుతరమైన బాధ్యతలకుఁ నడుమున్ బిగియించియాత్మదే
శరమ విశాలకార్యపిఁ బ్రశస్తివహింప ప్రణాళికల్ నిరం
తరము నొనర్పసాగిన ప్రధాని! మహాంధ్రము నిన్నువంటి కొం
దరి నిలఁగన్నదాట సుఖతల్గడుతెంపరలై చెలంగెడిఁ.

ఆరయ తేరగా పదవులబ్బునె? యెంతటివానికైన నీ
ధారుణిలో నొకండెపుడొ తానుఘటించిన పుణ్యకార్యపుఁ
గారణముఁ గదా పదవిఁగాంచుట నీకును పూర్వజన్మ సం
స్కారమువల్లనే కలిగెగా సచివత్వము రెడ్డిభూవరా!

ఈనాగార్జున సాగరంబొకటి రెడ్డీంద్రా! ధరామండలిఁ
నీనామమ్మును నిల్పజాలఁగలుగుఁ నీభావసౌందర్యమాం
ధ్రీనఁ బొల్చెడి నిత్యరూపమున, కృష్ణావాహినీభామ కం
ఠానఁగల్గు ప్రసూనదామము దిగంతఖ్యాతిఁ జేకూర్చెడిఁ.

క్షమ లేని జీవన కష్టాల యురులలో
బ్రుంగిపోయెను నాప్రభాత కవిత
ఆలంబశూన్య ప్రజానీకమార్గాన
పొలసాడె నాకళామోహనాంగి
అనసూయ లేని విద్యాపారగుల దివ్య
వాణిలో నలిగెనా భావలక్ష్మి
కర్మఠులైన పింగలిగాండ్రి మోసంపు
టురులలోఁ జిక్కె నా పరమధిషణ

సమతగురించి చెప్ప స్వామిభావనములో
లేదుచోటు నా కళాధిరమకు
నిక్కముగను నేటి నీ యేలుబడిలోన
ప్రకటితమ్ములగుత సకలకళలు.

తొలి నాంధ్రక్షితినేలు రెడ్డినృపసందోహమ్ము సత్సాహితీ
కళకున్ జేసిన దొడ్డసేవను వినంగా మై గగుర్పాటుం జెం
దు, లసత్ గౌరవచిహ్నముల్ మఱలం జెందుంగాక నాంధ్రాన నీ
వలనన్ నీలము వంశహేళి! మృదుభావా! ముఖ్యమంత్రీశ్వరా!

నరములన్ దెల్గు నెత్తురు పాఱ గొంతెత్తి
ఆలపించితిని మహాంధ్రగీతి
అప్రియత్నంబైన యనుభూతివల్లను
పరిచయించితిని క్రీస్తు పరమవాణి
ఒకమహాశక్తి నన్నుఱ్ఱూత లూగింపం
గల్పించితిని ఖండకావ్యకృతుల
గురుకటాక్ష శ్రీల కొన్ని లక్షణములు
గ్రహియించితిని కావ్యరచనసేయ

ఈశ్వరాజ్ఞవలన నీపండిత పదవి
భృతికి మూలమయ్యె రెడ్డినేత
సాహితీ తపస్సు సాంబాలు నీకిత్తు
నీయశమ్ములోన నేనునిలుతు.

నా 'పర్జన్యము' కావ్యకన్యక! యనంతస్నేహసౌశీల్య గా
ఢాపవిత్ర్యముఁ గల్గు నాంధ్రికుల కాంతారత్నమున్నేఁడు, భా
షాపారీణుల నిండుకొల్వున మహోత్సాహమ్ము భాసింపగా
నీపాణిన్ గరముంచితిన్ గొనుము యాంధ్రపౌరులుప్పొంగగన్.

సరసులు రెడ్డిరాజుల రసజ్ఞత నేలిన యాంధ్రదేశపున్
చరితములోన సత్కవుల శక్తులు మోహనకావ్యరాజమం
జరులయి వాసిగాంచెను ప్రజాపరిపాలనమైన నేటియాం
ధ్రమున ముఖ్యమంత్రి! కవితాసతి వెల్గుత నీదు కాలమున్.

కలుగున్నీకును నీకుటుంబమునకున్ గమ్రింపు సౌఖ్యమ్ములు
జ్వలమై భూస్థలిలోన నీదయిన ప్రాజాపత్యమిచ్చోట నాం
ధ్రులకున్ జేకురుఁగాక! రెడ్డి ధరణీంద్రుల్ తొల్లిచన్నట్టి జా
డలలో లాగుము తెల్గుదేశరథమున్ ఢంకాబజాయించుచున్.

సుమమృదు భావునకును నాం
ధ్ర ముఖ్యమంత్రీశ్వరునకు ప్రథిత సుదీక్షా
సుమతికి నీలము కుల ది
వ్యమణికి సంజీవరెడ్డి ప్రతిభా ఖనికిన్.

జ్యోత్స్నాసద్మము,
1–3–59

నా సమర్పించు
పర్జన్యము
జ్ఞానానందకవి.

పర్జన్యము

కడలిరాయని మహోగ్రతరంగముల పొంగు
కవధిఁ గల్పించి యాటాడువాడ

గగనమధ్యమునఁ జుక్కలనెల్ల నిర్మించి
వెన్నముద్దలవోలె పెట్టువాడ

జననిగర్భమునఁ బుట్టినపాప నొసటిపై
భావిజీవితచర్య వ్రాయువాడ

గడ్డిపోచలను సింగారించి మానవా
నీకమ్మునకు నీతి నేర్పువాడ

భక్తవరులహృదయ వనజాల వసియించి
పేదవారిడొక్క వెలితినింపి
విశ్వవిశ్వములను వెలుగొందు మహనీయ !
ఆదిదేవ ! నిన్నునభినుతింతు

ఘనుడు గౌతమబుద్ధముని నీతి నిలయాన
కాపురించినయట్టి కలికి మిన్న

ప్రథితశంకరుని యద్వైత కళాశాల
ముక్తిబోధనవిన్న భక్తురాలు

పర్జన్యము

బ్రహ్మచారి సరేంద్రు భాషార్ణవమ్ములో
గాహనమ్మొనరించు ఘనపురంధ్రి

అమలసద్గుణుఁడు మోహనదాసు గీతాల
భజనఁ గావించిన పరమసాధ్వి

నాథ! విన్నవింతు నామాతృదేశమ్ము
భారతమ్ము నన్ను భారతీయు
డందు దేశభాషలందు నాయది తెల్గు;
తెలుగువాఁడ నేను దేవదేవ!

పేరొంది విశ్వపృథ్వీరంగభూమిలో
గజ్జెఁగట్టినది మాకన్నతల్లి

భూనభస్సులు మాఱుమ్రోయ శాంతిసమత్వ
మునుఁ జాటి వచ్చె మాయనుఁగుతపసి

ముజ్జగాల్ భళియన బులిపించు మతధర్మ
మెఱిఁగింప నోడెనె మాయింటివాఁడు

జననిదాస్య నిగళమునుఁ ద్రెంచఁ బ్రాణాల
నర్పించెఁ దెగువ మాయగ్రజుండు

త్యాగములకు భక్తి తాత్పర్యములకును
గుణములకునుఁ గూడఁ గొదువ లేదు
కాని సర్వశక్తికల జగదీశుని
యలతి ప్రేమభిక్ష కలుగవలయు.

ఫలమో? పుష్పమొ? తోయమో యిడుట
సంభావ్యమ్ము చర్చింప పె
ద్దలసందర్శనవేళలో ననెడు ప్రోక్తంబుల్
యథార్థంబులై
నిలువంజాలవు నాయెడ ప్రభువ; కానీ! నీకు
సద్భక్తిఁ జే
తులుజోడించి మొసంగెదన్మనసు
సంతోషింపుమోయీ ప్రభూ !

మానసపత్రమ్ము నాలోన మనుటవలన
జీవచైతన్యశక్తి పుంజీభవించి
నన్ను మేల్కొల్ప నేడు విపన్నజాతి
తరపుననొసంగు విజ్ఞప్తి దయనువినుము.

పర్జన్యము

మావిజ్ఞాపన పత్రిమందికొని సంబాలించు టేమాకునో
దేవా! వేయివరాలమూటయగు మాదేశానకెల్లప్పుడున్
శ్రీవైదగ్ధ్యము శాంతపుం బ్రతుకుఁ బ్రస్ఫీతంపు భాగ్యాలు, స
ద్భావాలన్ దయసేయ నిన్నెపుడు సభ్యర్థింతు సర్వేశ్వరా!

నిమిషము శ్రాంతిలేక ధరణీవలయమ్మునుఁ గాచునీదు, కా
లమును హరింప నామనసు లాగదు దుందుడుకొప్ప వ్యర్థవా
దములకుఁ దాపునీయగ ముదంపడు వాఁడను గాను నాదు, దే
శమునకు శాంతిసౌఖ్యముల సంతతమీయగ వేడెదన్ ప్రభూ !

అదిగో! యీజనపంక్తిమధ్యమున దైన్యస్వాంతుడై నిల్చె నా
పదకుం బట్టయినట్టి పేదసుకవివ్యాసర్షి! క్షోణీమహా
భ్యుదయార్థంబు రచించెఁ గావ్యములనెన్నో నేఁడుఁ గన్పింపఁడే
బదులీయంగను లేని దేశమున గప్పాల్ గొట్టు నాజాతికిన్

కృతులందేరగ స్వీకరించి కవులన్ దృప్తాత్ములం జేయకు
ద్ధతులై నిక్కుచు నీల్గుచుండెడి ప్రబుద్ధశ్రేష్ఠులున్నారు శా
శ్వతభాస్వద్యశముం గడింపగఁ దలంపం జూచుచున్నారు కాం
చితివా ? వారి న్యాయమిమ్ము మఱి నీచిత్తమ్ము మాభాగ్యమా.

తనజాతీయుల భావముద్రికలు స్వాంతంబందు బింబింప,నూ
తనమర్మముల నాకళించుకొని యాత్మప్రేరణమ్మున్ బ్రవ
ర్తనమున్ జూపి సతమ్ము నాటక కళారంగమ్ములోఁ బేరుఁబొం
దిన వైశిష్ట్యముఁగల్గు నాటకులు తండ్రీ! వారినీక్షింపుమీ.

ఈబక్క-మనిసిఁ జూడుము
బాబూ! మూన్నాళ్లనుండి పస్తులువడి తం
డ్రీ! బలవన్మృతిఁ బొందగ
గాబరపడుచున్న యట్టి కార్మికుఁడకటా!

యజమాని యడ్గుదమ్ముల
ధ్వజపుంజాయలవసింప తగదనితానై
భజనలు సేయఁడు కావున
గజబిజఁ జేసెను దరిద్రకాంత విభునరా!

ఉల్లాసానఁ గబుర్లఁజెప్పికొని యేవోరిత్తవాగ్దానముల్
వల్లింపన్ శ్రమవడ్డ వేత్తలను దేవా! కాంచితో దేశమే
కల్లోలంబయి భిన్నభిన్నములుగాఁ గన్పట్టెఁబో జల్లెడన్
నీల్లుంబోసిన చందముండుటను తండ్రీ! మేనుబజ్జించెడిన్.

పర్జన్యము

చెమటబిందువులోడిచి చింతపడక
స్వార్థరహితమగా జీవనయాత్రసలిపి
పరులకుపకార మొనరించు వాడతండు
ఆర్షసంప్రదాయ మెఱుంగు కర్షకుండు.

ఆలుంబిడ్డలతో క్షుధానలముతో సల్లాడి దేహమ్ముబల్
తూలన్ గన్నులు లొట్టవోవఁ దనవిధ్యుక్తంపు ధర్మమునన్
స్కాలుంబిల్లల నీతిపాఠములతో గుంఫించుచున్నట్టియా
బోళావాడు ప్రభూ! యతండెఱుగు నీపూజాపురస్కారముల్.

జననికిస్వేచ్ఛనీయఁగల జాగృతిలో గుజరాతుమహానియా
దినపెను పాంచజన్యపు ప్రతిధ్వనివించునతండు దేశమా
తనువిడిపింపవచ్చిన యుదారమహాశయుడైన త్యాగి యా
తనికి భుజింపబువ్వనహా ధర్మమదిట్టులసాగునే ? ప్రభూ!

స్వామి! యితడు దండిసత్యాగ్రహమ్ములో
కరముచందు గాంధిగారి యడుగు
జాడలోన నడచినాడు నేడీతడు
చితికిపోవునట్టి బ్రతుకు బ్రతుకు.

వానకునాని సూర్యునితపమ్మునమ్రగ్గి నిరంతరవ్యథా
గ్లానిసహించి జీవితము కాఱుమొగిళ్లనలెదలంచి, గి
ఝానుకరానఁబూను పనిగానికి నిత్యమెడారిజీవితం
బైన తదీయజన్మమున కర్థమదేమి? వచింపవా ప్రభూ!

జరుగలేదన్న జహ్వాయపండితుడుఁ గోరు
వక్రమ్ముకాని కార్యక్రమమ్ము

నిండలేదన్న కందినడెందమున్నట్టి
బక్కచిక్కిన పేదవానిడొక్క

తగ్గలేదన్న వందలప్రణాలికలున్న
నున్నతంబౌ నిరుద్యోగబాధ

పొలియలేదన్న యభ్యుదయమ్ము ఖండించు
కలుషితంబైనట్టి కులపిశాచి

భువినిక్రమ్మలేదు భువనమోహనమైన
కర్మయోగిగాంధి మర్మవాణి
చేతులెత్తి పూజసేతునో దేవరా!
ఇందుబద్ధమగుచు నింత లేదు.

పర్జన్యము

అసఘా! యెవ్వడు చేసెనో తెలియదీ యస్పృశ్యజాతిన్ గనుం
గొనవేదమ్ములలో లిఖింపబడెనే? న్యాయమ్ముఁ గల్పించి నీ
తినిఁ బోఁ గొట్టినవానిపై నితడు కుస్తీ బట్టి నుంకించియా
తనిపై వ్యాజ్యమునేసె వర్ణముల వ్యత్యస్తమ్ము రూపించుమీ.

పరివహింపవలె హైందవక్షేత్రమందెప్పు
డమలకారుణ్య గంగామృతమ్ము

చరియింపవలె సర్వభారతకాశ్యపినంత
మహితమా సచ్ఛాంతిమారుతమ్ము

నివసింపవలె గాంధి భువనానచిరముగా
శర్మప్రదాయిని ధర్మదేవి

వెలయింపవలె కులకలహాల దేశాన
పాపభంజక దయాదీపకళిక

పరిమళింపవలెను పావనభ్రాతృత్వ
భావకుసుమరాజి భారతమున
కరుణగల్గుగుండెఁ గలవారిఁగనుఁ జేయ
నాథ! నీకు ప్రార్థనమ్ము సేతు.

తరములుదాటి సంఘమునఁ దావిసుమంతగణించుకొన్న యీ
యిరువురు మాలమాదిగలె యీసులురాసులుఁగాఁగఁ బెంచికొం
దురు పదవీవిమోహమునదోషము లేశములేనివాని నీ
వెలుగుము వేనుఁ జెప్పఁబని యేమిప్రభూ! తిలకించుమాపయిన్

అవని నేడు మొలిచె శివమెక్కు- సిరికథల్
హరికథాళి మఱియు శిరసుకథలు
కవితకింత దిక్కు- కానంగరావయ్యొ
చెప్పికొనఁగనిదియ సిగ్గుచేటు

నాప్రక్కంగలవానిఁగంటివె? జగన్నాథా! సజీవాంధ్రభా
షాప్రాగల్భ్యవిముగ్ధమోహనసుధా సామ్రాజ్యసంధాత! ది
వ్యప్రామాణ్యముఁగల్గు వాక్పతినిఁ గాపాడంగయత్నించు మన్
నీప్రాపున్ మదిఁగోరివచ్చెనికఁ దండ్రీ నీదెభారమ్మికన్.

ఋతమువచింతునీవు సెలవిమ్ము నమస్సులు మంచిచెడ్డలెం
చితొడమసత్కవీంద్రులకుఁ జెప్పగ గారవమన్ననున్న యీ
వితమున సాహితీరమకు విశ్వజనీనత సంభవించునే?
యతికిని ప్రాసకుంగలుగు నైక్యముఁగావలెగాదె? యీశ్వరా!

పర్జన్యము

ఈపృథగ్జనునకు హ్రీలేదుధీలేదు
రసముసృష్టిఁజేయు ప్రజ్ఞలేదు
తానుకవినని మొనగానిగాఁదలచును
పేడిమూతి వెఱ్ఱివెంగళప్ప

లోకజ్ఞానమునాస్తి దొడ్డగుణమాలోపమ్ము పాండిత్యమా
ఆకట్టైనిలుచుండు భావముపదాలంకారముల్ పూజ్యమా
ధీకుల్ మెచ్చని శబ్దజాలములహత్తించున్ వృథాకావ్యమం
దీకాలుష్యమనస్వి మెచ్చడోరుఁదండ్రీ! వీనినీక్షింపుమీ.

ఈపథ్యాలో తిలక్ ఏగినాడొకవేళ
అదినేడుఁ గనగచ్ఛపోదలకిక్క

ఈసాలలో మొన్న గోసాయి యలగాంధి
నిలిచె నేడదియు గబ్బిలప్రకంపు

ఈరంగముననాడు నృత్యమ్ము ధర్మదే
వతసల్పె నదియు గప్పాలదిబ్బ

ఈరాజ్యపాలనం బారాధ్యమానాడు
నేఁడుబూడిదను పన్నీరు పోత

పులకరించెవాస నలమూలకమ్మున
అందమైననాటి నందనమ్ము
నిమిషముండలేము నేడు దుర్గంధమ్ముఁ
గొట్టు నీవదియరికట్టుమన్న!

పైకినటించు గాంధిమునివారసుబోలె స్వతంత్రభారత
శ్రీకి నతండెకర్జమని చిందులుఁద్రొక్కి బడాయిఁగొట్టి యీ
లోకము కన్నుఁగప్పి యిసిరోజతనమ్ములు సేయుచున్న యా
లౌకికమూర్తిఁ జూడుమపరాత్పర! గుండెలు దద్దరిల్లెడిన్

రాటమ్మోని మహాత్మగాంధి పెనుపోరాటానసచ్ఛాంతి ఘం
టాటంకారము మారుమ్రోగెను లసన్మాన్యప్రభోద్ధామ వి
ద్యాటోపమ్ములు రాణఁజెందినవిస్వాతంత్ర్యమ్ము సిద్ధించె ను
ద్ఘాటింపం బొరపొచ్చెముల్ బలిసెఁ జక్కంజేయ నర్థించెదన్

అనభిజ్ఞుల్ మతిమాలిపల్కుదు రగ స్వభ్రాతృసంబంధులై
గుణముల్ గల్గినచోట తప్పులని తక్కంజోట్లు నొప్పించు నీ
సునమూఢత్వము పెచ్చుమీరిన మనస్సుల్ గల్గు ఛాదస్తులన్
గనినావా? యిదిగో సుదూరముననున్నారయ్య వీక్షించుమీ!

పర్జన్యము

మృత్స్నసమానమైనది శరీరమటంచు నుపన్యసించి త్రా
కృత్స్నఁ మిత్రమై యొరులకెప్పుడు వంచనసేయుచోఁ గళా
జ్యోత్స్న శుభోదయంబగునె? జొబ్బిలునే? కవితాస్రవంతి, యే
మృత్స్నఘటింప జాలక సదృష్టముఁగల్గు వచింపవా? ప్రభూ !

మానట్టింటను జన్మమెత్తినది శుంభచ్ఛారదా దేవతా
శ్రీనవ్యోదయ భావవాహిని, రసశ్రీధిష్ణ్యయంచాడి యే
వోనాదమ్ములసల్పి జీవితము నేదోమార్గముంబుచ్చ నీ
ప్యానైష్కర్మ్యలఁగాంచితో ప్రభు! మనస్తాపంబుఁగల్గించెడిన్

చరియింపరాదు గర్జన సల్పినాసీమ
నదయకీల్లైన పంచాననమ్ము

భుజియింపరాదు భూములులేని నిఱుపేద
సాపాటు సధికారజంబుకంబు

శబ్దింపరాదు దౌర్జన్యదేవత కరా
ళక్రూరి ఘోరంపుపర్జన్యఘోష

కనిపింపరాదు సంఘమును ముక్కలుసేయు
పక్షపాతస్వాంతలక్షణమ్ము

చివురులెత్తరాదు వివిధవర్గములలో
స్వీయమైన రాజకీయరభస
దేబెరించుబ్రతుకు దేశానఁ బోఁగొట్టి
ప్రేమశాంతిభిక్ష పెట్టుమన్న!

కారులమీఁదజోరుగ షికారులుపోయుఁ బజారుసల్పిశృం
గారముకోసమై ధనముఖర్చొనర్చి మహాత్మగాంధికిం
పాడు స్వదేశపున్ ఖదరుబట్ట ధరించినటించుభక్తుల
వ్వారలు రంగుమార్చిన జవానులఁగన్న నిజమ్ము తేలెడిన్

ప్రతిభాశాలి యతండు దేశమునకై ప్రాణమ్ము నర్పింపను
స్థితినిన్వీడి యెదిర్చె శాత్రవుల సిద్ధించెన్ స్వారాజ్యమ్ము దు
స్థితికిన్ బాల్పడినాడు, నేడుపదవీ సింహాసనమ్మందు సం
స్థితుఁడైనట్టి మనుష్యుఁడీతని సమర్థింపండు వాచింపగన్

మొన్నటిదాక వానికిలబువ్వభుజింపగలేదు నాడుప్ర
క్కన్నిలయమ్ముఁ గట్టుకొని కాపురముండెను నేడువాఁడుసం
పన్నుఁడు వానివానిమఱి వానిపదమ్ముల నాశ్రయించి నే
డున్నతి నున్నవాఁడు కనవో వినవో జగతీంపహాస్యముల్

ప ర్జ న్య ము

అదిగో! చదువులో నాజూకుఁ బొదుగుకొన్న
ముగ్ధయొక్కస్త్రీ తనదారిఁబోవుచుండ
లొట్టలనువేయు యువకుల జట్టుగనుమ
ఆర్షభారతమందు మర్యాదనేడు

రాజకీయముల పరాయిరాజులవల్ల
స్వామి! వానివెన్ను వాచిపోయె
బాధితుండువాడు వానిజాగనితండు
పంచుకొనగనిల్చె ప్రభువ! నేడు

ఈలంచాలమహాపిశాచి జలగై యీ దేశముంబీల్చగా
వాలాయమ్మున సాగుచున్నయది త్రావనల్ల పేదప్రజా
పాళింజూడుమ సర్వముం దెలియు దేవా! యిట్లైపోనిచ్చుచో
నేలావణ్యము లెట్టి పొందులిట తండ్రీ! నిల్చుఁ బ్రశ్నించుచో.

వేండ్రింబైన మనస్సుతోఁ గుమిలి యీవిశ్వమ్ము శ్రేయమ్మెదన్
దీండ్రింపన్ దనదేహమిచ్చుముని గాంధీ దేశమం దేకనన్
గోండ్రింపుల్ గికురింపులున్ మఱియు పెఙ్ గోండ్రింపు గాండ్రింపు
లున్
తండ్రీ! సిగ్గుసెప్పుచో నెటులసంధానించెదో నెయ్యమున్.

894.8131
TNA
Acc. No. 7487

పర్జన్యము

మానవజీవితమ్ము సుఖమా! కనుమింబికిరాలమారి పెం
పూనరసప్రపంచమున నూపిరి తీయుగనీడలేక దుః
ఖానులదగ్ధమూర్తులయి యారటమందుచున్న వారల
న్నా! నిన్ను మొక్కుకొందు నవనాయముదిద్దగ నిన్నుఁగోరెదన్

నారాజ్యమ్ము ప్రజాప్రభుత్వమగుటన్ గంటిన్ క్షుధారాజ్యమం
చీరాజ్యమ్ము ప్రజాస్వరాజ్యమనినాహిందూప్రజల్ పల్కుటల్
నారక్తమ్ముసహింపనేరదు జగన్మాన్యా! శరీరమ్ములో
నారాచమ్ములుఁ గ్రుమ్మినట్లుగను జ్ఞానానంద సంధాయకా!

తెన్నగవిన్నచోఁ గరుణలేనికులీనులు పేదవారి న
కష్టన్నునఁబెట్టు హింసలకుఁ గందనగాయ చెమర్పదా? యెదో
భిస్నటదించుజీవితము వెల్తియ లేకను వెళ్లబుచ్చు నీ
తొస్సెలపైని జాలిఁగొని తోరపువిన్నపమాలకింపుమా!

తలనుదాచుకొనగ స్థలమింతలేనట్టి
పేదవారిబ్రతుకు పృథివిలోనఁ
గనుచు నూఱకుండి కారింతువో? జాలి
బఱపిప్రోచెదవా? కృపాసముద్ర

పర్జన్యము

నెత్తురుఁబొట్టులు ఖరుచై
సత్తువనీగించె మిత్తి సత్తువునకు నీ
బత్తుం డీతనిఁజూచినఁ
జిత్తము నీయందునిలిపి సిద్ధుడు కాడే?

భృతిజుండీతడు కూడుగుడ్డకయి తండ్రీ! వాచిపోయెన్ యథా
ర్థతకున్ జోటిసుమంత లేనిక్షితిలో దానమ్ములింపొందునే ?
గతిలేనట్టి బికాసిమోములఁ గళాకాంతుల్ విడంబించునే ?
వెతలంబడ్డ దరిద్రమూర్తులకు నీవేదిక్కు సర్వేశ్వరా!

మోసమ్మున్ మెలివైచినిల్వబడె గంభీరమ్ముగాఁ గాంచినా
వో, సామీ! యితడొక్క సంస్థకుమహోద్యోగీంద్రు డధ్వాన్న
పృ

వేసాల్ వేసి ధనమ్ముగుంజుకొను గర్విష్ఠుండు దేశాలలో
ఈసన్న్యాసులసంఖ్య హెచ్చినది యెట్లీదేశముల్ బాగగున్

గండరగండడైన కవిగానికి జీవితమేయెడారిగా
నుండు రసజ్ఞశేఖరులకుండదుసొమ్ము, ధనాఢ్యులెల్లరున్
దండుగకైనొసంగరు నాణెములన్ దిగనీల్గుచున్ మహో
ద్దండులమంచు నెట్టిభుజదర్పముఁజూపుచునో పరాత్పరా!

ఏడుపువచ్చునన్న క్షమియింపుము చెప్పకచెప్పు వీనిదౌ
గోడునిజమ్ము వీనికనుగోనలజాలిన యశ్రుబింబముల్
గూడ నిజస్థితిం దెలుపు కొండొకదెబ్బకు లొంగిపోయెన
వ్వాడు బడాయికోరు తెగవాగుడుగాడు పరీక్ష సేయుమీ!

తగినవాడెవండో? తగనివాడెవ్వఁడో
తెలిసికొనగలేని దేశమందు
కళలుఁగాదు బ్రహ్మకొలువుకూటంబైన
నిలువలేదు నిలువనీడ లేదు

ఇతడస్పృశ్యుడటంచుఁ జెప్పితిగదా! యిందాకభావమ్ము చ
రిత్రమున్ జర్వణమైనసిప్పుతఖరా లేదన్న! తత్సంస్థకున్
బలియెవ్వండు? నిజానికీవిషయముల్ బ్రస్తావనంజేయుచో
భృతికిన్ దూరుడగున్ యథార్థముగఁ దండ్రీ; న్యాయమిప్పించుమీ

ఇతడుగోచిపాత బ్రతుకు బ్రతుకుఁగాని
దేశమన్నగుండె తీవరించు
ఇతని లెక్కపెట్ట రీనాటిజనములు
దంట! వీనినొక్కకంటఁ గనుమ!

పర్జన్యము

ఇదిగో! చంకనుబిడ్డనెత్తికొనియెంతేసిగ్గుతోనున్న యీ
ముదిశంగాంచగ గుండెబ్రిద్దలగు బాబూ! యీపెమాంగళ్యమున్
బ్రిదలంజేసిన దుష్టభావుడగు పాపిన్నీవు సైరింపకు
న్నదయాధర్మము లీప్రదేశమున శూన్యంబై వినాశంబగున్

మతముల పితలాటకముల
మతులంబోగొట్టుకొన్న మానవులెల్లన్
సతమతమగుచును శివమె
క్కితిరుగువీరినిఁ గనుమిటఁ గ్రిగంటప్రభూ!

చిందుల్ ద్రొక్కుచునున్నవన్న భరతశ్రీగోత్రమందిప్పుడీ
విందుల్ నృత్యములట్టహాసములు నేపెద్దైనఁదిగ్గాడుచో
తందానామతి తందనానయనుచున్ ధ్యానాలు, నాజూకుకై
చందాలెత్తుట, గుల్లకట్టుట బుభుక్షాదేవతన్ దన్నుటల్.

కపటమనస్సులేని యొకకమ్మనిపూరుషు డాతడారయన్
బ్రిపయగుదీనమానవుల పాలిట నేదియొ సేవఁ జేయగాఁ
దపనమునొందు నిచ్చకముదాసహియింపడు కాని యెవ్వఁడో
కృపణుడు మోసమున్ సలుపఁగ్లిష్టములోమునిగెన్ బరాత్పరా!

పర్జన్యము

నీనిదుంప తెగ భళీ! నీతినియమాల
నిజముఁద్రొలగనట్టి నిండుకుండ
ఉన్నమాటపల్కు నన్న యీతనిఁగాంచి
ద్వేషగుణఖలమూక విస్తుపోవు

మఱచితినొక్కమాటను క్షమాపణఁగోరెదనిన్ను గట్టిగా
అఱచినవానికే సుకములన్నియుఁ గూడునటంచు వింటినో
సురవర! యేమిన్యాయమిదిచూచియుచూడనియట్టులుందువా ?
కఱకుతనంపుబుద్ధిగల కర్మఠులన్ నివసింపనిత్తువా?

అమృతముఁజిందు పద్యముల నాతనిపై రచియించివాడు జీ
వమున జరామరమ్ముగను భాసిలఁజేసెనుకాని యెందుకో
ప్రముదముఁ గూర్పడయ్యె ప్రతిభాయుతుడైన కృతిప్రభుండు దే
శమిటులెయున్నచోఁ గళలుఁజచ్చును దేశముఁబుచ్చిపోయెడిన్

డిగ్రీ లేదను కించ యేకలదు పాండిత్యమ్ములో వాడు సా
మగ్రిన్ దేశికునొద్దఁగూర్చుకొనె శుంభద్దివ్యసాహిత్య సం
ప్రాగ్ర్యంబన్నది యెన్నడో కలిగె నాంధ్రంబందు కావ్యాల్ రస
శ్రీగ్రాలన్ విరచించె నీదగుశుభాశీస్సుల్ ప్రసాదింపుమీ

పర్జన్యము

అతనిపాత్రమునకు నావిష్కరణమహో
త్సవము లేదు సుకృతిసభయు లేదు
ఆశ్రియమ్ము లేని యతనికెట్లబ్బును
నిక్కముగను సభను వక్కలాకు

ఈసంగనాచిమాయల
కోణంగుల కొంటెతనముగూర్పగ బాధల్
క్షోణీతలమున నిలువగ
స్థానము లేద నెడు వీనితగవును వినుమీ

పరమనిరంకుశుండు మెడవంచని సత్కవినాథుడాత డు
ద్ధురతరమైన కావ్యములు దోరముగా రచియించె షష్టిపై
నిలుమటి రెండువత్సరము లేగిన బ్రాహ్మణమూర్తి! మంచియున్
కలిగికలంగిపోవు కవనాంగనజాలినిగాంచుమా ప్రభూ!

అతడుమనోజ్ఞమంజుల కథాంకము లెల్లను శిల్పమందు జొ
ప్పి తనివిదీరెండు విశ్వశుభవీక్షణు డతనిచేతిలోని యు
న్నతమగుశిల్పమున్ రమాసినాథ! యులిసెస్ వసియించెగాంచనే
డితడు కలంగిపోయెను మహాత్ముల నీకళోకున్ ప్రభూ తకూ

స్వాతికి ముత్యముంబలెను వ్రాసినవ్రాతకుఁ గిట్టునంచు నీ
యాతనపడ్డ మానవుని యారటమున్ శమియింపఁజేయుచో
నీతఁడు సాగిపోవుఁ బరమేశ్వర! ముందుకు, లేనిచోఁ గళా
ధాత యితండు నీపయిని దాడినొనర్చు మనుష్యభావమున్

ఆకనుపించునాతఁడు మహాత్ముఁడు మోహనదాసుగాంధి కే
పోకడలున్నవో యవియెబో, యతనిన్వరియించెనిందులో
నాకనుమానమింతయును నాస్తి సమస్తజగాల శంసలన్
జేకొనె నీప్రసన్నతలనింపి చిరాయువులిమ్ము వానికిన్

శ్లాఘాపాత్రముకానిదై మఱియుఁ గ్లిష్టంబై భయోత్పాతమై
మోఘంబై యభిషజ్ఞమైకిఖిసటద్భ్యాభాగమై పాపసం
ద్రాఘిష్ఠంబయినట్టి జీవితములన్ సాగించుచున్నట్టి, యా
యీ, ఘోరాత్ములకున్న దేస్థలము తండ్రీ! స్వర్గధామమ్ములో

ఉద్యోగమ్ములకై పఠింపగను నేదో ప్రొద్దుపుచ్చంగ నీ
విద్యాపద్ధతి ముప్పదైదుగుణముల్ జేరమ్ము సాగింపగా
నాద్యంజ్ఞానముకల్గునే? చమవు దేశారాధన న్నేర్పునే?
విద్యోతించునె ధర్మవర్తనము లీవిశ్వంభరామండలిన్

పర్జన్యము

ఒకనికనుఁగప్పి తిరిగి వేఱొకని మంచి
చేసికొనెడు ముఠాగాండ్రు చేయువట్టి
ఈహామేషా తమాషా పరేశ! యెన్ని
నాళ్లు జరుగవలయునో? నిర్ణయమునీదె!

నిర్మింపన్ గుడిగోపురమ్ములను క్షోణీవాసు లుప్పొంగగాఁ
దీర్మానమ్ములసేసి పేదలకుఁ గానీనైన వెచ్చింపకే?
కర్మంబందుననమ్మి వీనిఁగనదుఃఖధ్వాంతచిత్తుండ నీ
మర్మంబందునఁ గల్గుభావములగమ్యంబౌను లోకేశ్వరా!

తనకునచ్చని భావమునఁజరించినవాని
హింసించు కరుణావిహీనుడితడు

తనమాట కెదురుచెప్పినవాని శ్రేయమ్ముఁ
దలపని దేశ బాంధవుడితండు

తనసమక్షమున స్తుతిని నొనర్పనివానిఁ
బలుకరించని దొడ్డవాడితండు

తనపాటకెపుడు తందానయననివానిఁ
బూర్తిగామఱచు ప్రబుద్ధుడితడు

ఆటరీకందువాఁ దాల్చి యచటనిలిచి
పరమదర్పాన ప్రజలకుపన్యసించు
నట్టిజగడాలకోరు కన్పట్టుఁ గనిన
నుర్వివృక్షానికే చీడపుర్వితండు

సోలుచుఁదూలుచున్ గనులుసొట్టలువోవ నిరాశమోముపై
గ్రాలగగోచిపాత తమకమ్మునఁదాల్చి కుటుంబభారమున్
దాళగలేని పీడితజనమ్ముల పెద్దయితండు దివ్యస
చ్ఛీలుడు నొక్క-కంటఁగని దేవర! చూడుమువాని నీవయిన్

విహరింపవచ్చునా? విశ్వసర్వంసహా
భానవిద్వేష ప్రభంజనమ్ము

దండెత్తవచ్చునా? నిండుభారతమున
శాంతినీయఁగలేని జాతరమ్ము

భుజియింపవచ్చునా? బొత్తిగానిఱుపేద
గ్రాసమ్ము స్వార్థరాక్షసులగుంపు

నటియింపవచ్చునా? నవభారతమ్మున
గొప్పచెప్పు మతాల చుప్పనాతి

పర్జన్యము

అలగవచ్చునె? చిన్న కార్యమునకైన
తొలగవచ్చునె? శాంతిపరితోషినుండి
స్వార్థమేయగుగాక దేశాలలోన
మహితసత్కీర్తి నాదేశమాతకిమ్ము

ఈసైన్సుచదువులో నేమున్నది ప్రపంచ
బీభత్సమొనరించు విధముగాని

ఈయింగిలీసులో నేమున్నది జగాన
పాశ్చాత్యభావమ్ము ప్రబలుగాని

ఈమేలిడిగ్రీల నేమున్నది యనంగ
గడుపునిండుటకు పాల్పడుటగాని

ఈగొప్పపదవులందేమున్నది తలంప
నపహాస్యభాజనమగుటగాని

ఇవిసహింపవుమాకు తండ్రీ! నిజమ్ము
సత్యమును దయాశాంతిశిక్షణ కళాల
యమ్ము లుపకారభావమ్ములనెడు పాత
శాలలున్నచో నాదు దేశము తరించు

ప్రాచ్యపాశ్చాత్య విజ్ఞానభావజలధిఁ
తనవిధీథి మథించిన దక్షుడితడు
పెద్దయుద్యోగి వర్ణవిభేదజాడ్య
ములనుఁ జేరి రేచుఁ జాటుగానిలువబడుచు

విద్యమానమందు హృద్యమా పద్యాలు
కంటగింపు చదువుగాండ్రి కింత
నెట్టితలలు వేసి బుర్రపాడొనరించు
పిచ్చివ్రాతలిపుడు వెక్కసించు

బహుమర్యాదగమాటలాడి జగతీభద్రమ్ముఁదానొక్కఁడే
రహిఁగాంక్షించినవాని చందమున దర్జాజూపివర్తించు నీ
కుహనాభక్తుడు వీడు మిక్కిలిదగాకోరై నిజస్వార్థలం
పుహితంబున్ మదిఁ గోరఁజెప్పును దయాంభోధీ ! పరీక్షింపుమీ

ఖదరున్బట్టధరించు మాత్రమున పక్కాదేశభక్తుండటం
చెదలో నమ్మినసంస్థకున్న యదె తండ్రి! యుజ్జ్వలంబైన భా
వి దగాజీవనముంబొనర్చు మనుజుల్ పెక్కండ్రు జీవింప న
భ్యుదయంబిచ్చట జీర్ణమై చివికిపోవున్ విశ్వసంరక్షకా!

పర్జన్యము

లేవీనాడు కళాసరస్వతికి తండ్రి! పల్లకీమోతలున్
లేవీనాడు కళాసరస్వతికి తండ్రి! దివ్యసన్మానముల్
లేవీనాడు కళాసరస్వతికి తండ్రి! యర్హాస్థానముల్
లేవీనాడు కళాసరస్వతికి తండ్రి! చొక్కపున్ బూజులున్

భూదానోద్యమ దీక్షఁబూనెనిట బాపూజీ హితుండొండు తా
నాదేశించినవాక్కు బమ్మనుడియై యావత్ప్రపంచానికిన్
మోదంబున్ ఘటియించె నేటికిఁ బ్రజామోదమ్ముసంధిల్లుచో
ప్రాదుర్భావముగాదెరక్షక! క్షమావాల్లభ్యసంలబ్ధికిన్

ప్రారంభోత్సవముల్ పురాతనములో రాజన్యులున్ సేయుటల్
ఏరాజ్యమునైనఁ జూడమిక నేడీమత్తుకార్యానికిన్
ప్రారంభోత్సవముల్ ఘటిల్లుటలు సౌభ్రాతృత్వమీదేశమం
దారూఢంబగునట్లుగాఁ దలచుచున్నానయ్య సర్వేశ్వరా!

అమ్మచెల్లకచూడు వీడమ్మకడుపు
బంగరువుగాను హాస్యాల పంటవీడు
వీనిజిహ్వాంచలమునుండి వెడలునట్టి
మాటమాటయుఁ గననవ్వులాటకిక్క

సభ్యతకల్గు లోకమునఁ జక్కనిజీవనమిచ్చి ధర్మ వి
ద్యాభ్యసనమ్మొనర్పగ సహాయము శ్రేయమునిచ్చి దేశమం
దభ్యుదయమ్ము మోసులిడ నంజలిసల్పెద మాపయిన్ త్వదీ
యాభ్యుపపత్తి కల్గిన మహాసుకృతమ్మని యెంతుమో ప్రభూ!

ప్రభువులుఁ జిత్తగింపవలె వాడుదరంభరి! స్వప్రయోజనం
బభము శుభమ్మెఱుంగని సుధామలమూర్తులఁ గష్టపెట్టి తా
విభవమునందుచుండుట ప్రవీణతకుం దగలాంఛనమ్మొ? నీ
ప్రభుత మఱిట్టిదైన బడనల్ గొడనల్ బొనరింపకుందురే॥

తీయగఁ బల్కరించి వెనుదీయనిసుండెను గౌఁగిలించి దీ
ర్ఘాయువుఁ గోరునట్లుఁ గుశలాదులనడ్గును పైకి యీఁగడు
గ్గాయి కిరాయిలేనిదె నిఖార్సుగ నేపనిఁ జేయలేడు తం
త్తైయగుపించు నిచ్చట మహాత్మ! జగానఁ గనంగనంతయున్

పదుగురిలోన నిల్వఁబడి వాక్కును బైటకుఁ జెప్పలేని సత్
హృదయముఁ గల్గునీతని నిజేప్సితమున్ వినియాదరించుచో
బ్రదుకు సమస్తవిశ్వముల బాగునుఁ గోరి కితాబులెందుకో?
చదువనదియెందుకో? పసుల సౌఖ్యముఁ గోరగలేని వేళలో

పర్జన్యము

అతడు రంగుమార్చ పతకమ్ము వేసిన
బిజుగుకాడు గాంధియిజమువాడు
ప్రిజలులోన ప్రిజలుగజిబిజియైపోవ
నేనిదిసహియింపలేను తండ్రి!

జనతాసమతాకవితయు,
వినయవిధేయత విశాలవిద్వత్తు, యశో
గుణపత్త్రయు, ధీమత్త్రయు
ననుగ్రిహింపుమిక భారతావనికి విభూ!

ముంచరాదెప్పుడు నుప్పొంగి సీమలనెల్ల
దేశానమున్న నదీనదాలు

దించరాదెప్పుడు దిగ్దేశాలలో వాసిఁ
జవిఁగొన్న జాతిగౌరవపతాక

త్రుంచరాదెప్పుడు విద్యోతించు మధురమా
గానబుపూచిన స్నేహకుట్మలమ్ము

ఉంచరాదెప్పుడు సర్వోర్వీతలమ్మున
పరమనాశనపు టస్త్రమొంతు

పెంచరాదెప్డు విభేదభావమ్ములు
మంజులమ్ములయిన మానసముల
శాంత్యహింసలనెడి సన్మార్గసాధనా
లనఘ భరతదేశమునకునిమ్ము

స్ఫూర్జచ్ఛాంత్యనురాగముల్ వసుధఁబ్రస్ఫోటింపగాఁజేసి యం
తర్జాతీయప్రమాననీయమగు సత్కారాల నెన్నింటినో
యార్జించెన్ నెహురూప్రధానియిదిపుణ్యంబిండియామాతకున్
అర్జియెందుకు జవ్హారాఖ్యునకు శ్రేయమ్మిమ్ము భూయమ్ముగన్

ఇంతటిదాకనీకు శ్రమనిచ్చితి బొక్కెడుమంచినీళ్లు నా
యంతటివాడొసంగఁ బరిహాసమగున్ జగదేకనాథ! ప్రొ
ద్దంతయు నీవుమాకొఱకునై సమయమ్మునొసంగినావు మే
మెంతగనో ఋణస్థులము పృథ్వినితథ్యమునకు నీశ్వరా!

పృచ్ఛింతున్ దమసన్నిధానమునమాహింద్రా మహీచక్రమున్
స్వేచ్ఛాశాంత్యనిలమ్ముఁబ్రాకిన మహాసీమన్ గనుంగొన్న వృ
క్షచ్ఛాయన్నివసించు పేదలు బుభుక్షజ్వాల సల్లాడుచో
సచ్ఛాంత్యుద్ధతులెచ్చటం బోవయునే? స్వామీ! విచారింపగన్

పర్జన్యము

ఒకడును కూడుగుడ్డకొఱకుర్వర బాధభరింపరాదుపై
సకలకళాప్రసూనములు జక్కఁగపూచి నిసర్గవాసనల్
ప్రకటితమై సెలంగవలె భక్తియుఁ గమ్రవినమ్రభావముల్
నికషపు ప్రాయమున్ జగతినింపు, నిలింపులు సబ్బురంపడన్

ఆగమశాస్త్రముల్ జదివినట్టిమనుష్యుఁడతండు స్వామి! నీ
యాగమనమ్ముఁగాంచిహృదయమ్ము ప్రకంపమునొందఁ బ్రక్కఁగా
దాఁగొనినాఁడు శాస్త్రముల ధర్మములీతనికిన్ రుచింపవీ
లాగుననున్న ధర్మముపలాయనముం బొనరింపదా? ప్రభూ!

ఏదేశమ్ముననైనఁ గల్మికిఁ గడున్ హెచ్చైనస్థానమ్ము మ
ర్యాదల్ పూజనముల్ ఘటించునెడనయ్యా! శీలసంపత్తికిన్
ఏదారుల్ పొసగున్ సృజించితివి నీవీసృష్టినిట్లైనచో
నీదివ్యాశయమిందు దెబ్బతినుతండ్రీ! యిందుకేమందువో?

క్లిశితమనస్సుఁగల్గిన పకీరతడాతడమాయకుండు వా
డశనములేక రోగమునకగ్గలమయ్యెను పేర్మితోడనే
దశబలుడైనదేశమునఁ దాఁకొని మాఁకొనుకాటకాలనే
దిశకుమఱల్చు నీవలపు దీవనలిమ్ము స్వజన్మభూమికిన్

కాకికి యెంగిలిమెతుకుల
నేకరముననైనఁ బెట్టకీతఁడు విశ్వ
శ్రీకారమ్ములఁ గోరెడి
పోకిళ్లాపినిఁ గంటఁజూడుమ ప్రభువా!

రుణమ్మునందుఁ బరమేశ్వర! నీసెలవైనచోఁ గళా
లు చెప్పలేకనుభవించెడి దుర్భరజీవితాలు, వా
మ్ముఁ జేయఁగాబడిన దాతలయీవులవంచనాల గ
త్తులఁ జెప్పసిగ్గగును మార్చుమువారిని మంచిత్రోవకున్

క్ష్మాహితైషియైన జవ్హరులక్ష్యంపు
పంచశీల వజ్రబంధనమ్ము
పొల్పుమీఱ బ్రహ్మకల్పాంతమున దాకఁ
దనరునట్లుఁ జేయుమనఘ చరిత!

పాత్రముఁ జేతబూనియదె యావీథిన్ గడున్ దీనతన్
ంఫన్ దిరుగాడు మానవుఁడు క్షుత్పీడన్ ద్వదీయాంశమీ
ండితనికేది దిక్కగునుపృథ్విన్నిత్యమిట్లైననీ
దక్షతలే, ముఖాయుగుజగద్రక్షా! కటాక్షించుమీ.

పర్జన్యము

దొరలయి సౌఖ్యవీచికల దోగెడు కొందరు దొంగలై నిరం
తరము తపస్సుఁ జేయు జడదాసులమాదిరిఁ గానిపింతురీ
భరతవసుంధరాస్థలిని పాపము! వీరు నిరోధశక్తులం
చెఱుగరమాయక ప్రజలిసీ! సమయింపుము దుష్టశక్తులన్

పట్టువస్త్రాలు ధరియించి పగటివేష
గాని చందానదాబు దర్పాన శీవి
గా షికాయకేసును మొనగానివోలె
చెప్పదేశాని కీతడు చేదుమొక్క

కడుపుచించిన నొక్కయక్షరమురాని
భత్యమున్నట్టి కపటసాహిత్యవేత్త
పండితబ్రువులెల్లరు భజనసేతు
రతని యధ్యక్షపదవికి నసునమంది

నిజముగ మేలుకొన్న ధరణీవలయంబగుచో స్వదేశమం
దిజములగోల యేల? పరివృద్ధి నొసంగనివాక్కు లేల? యీ
గజిబిజి యేల? వర్గముల గందరగోళము లేల? బువ్వకై
గిజగిజలాడు పేదల పరికింపగ మీసలుదువ్వు టేలకో?

పర్జన్యము

నిలువంబెట్టితినిన్ను నింతదనుకన్నే నింత మాట్లాడగా
సెలవిప్పించిన నీసుహృత్తునకు జేజేలిత్తు మన్నింపవే
కలవెన్నో విషయాలుఁ జెప్పగ జగత్కల్యాణసంధాత! ఆ
వల నీచిత్తము రెండుమాటలను చెప్పన్ బూనితిన్విన్నచో

అలముకొన్నవి భారతాకాశమునను ద
గ్రిపుమతోన్మాదమేఘాలగుంపు

చొచ్చుకొన్నవి నిజక్షోణీపిచండాన
కులమన్న నుక్కుకత్తుల వ్రజమ్ము

గుచ్చుకొన్నవి మాతృకుంభినీ శిరముపై
నిలుపేదహృదయాల మొఱలముళ్లు

తగులుకొన్నవి స్వీయజగతి పాదాలకు
నిగిడాకు దారిద్ర్యనిగళయుగము

ధ్యానమగ్నులైన మహానింద్రజాతికి
పుట్టుచోటు భరతపుణ్యభూమి
నిట్టిదీనదశకు నెట్టుకఁ గాపాడ
ప్రభువ! నీకు విన్నపమ్ము సేతు

పర్జన్యము

తలచినాడు స్వారాజ్యధామాన ప్రతివాడు
శాంతిదాంతుల నివాసంబొనర్ప

వలచినాడు సమస్తవసుమతీ భాగమ్ము
నిస్తులంబగు ప్రేమ విస్తరింప

పిలిచినాడు జనాంగముల దివ్యకంఠాన
టకటొంకు లేని పాఠాలునేర్ప

కొలిచినాడు దిగంతములు మెచ్చ ప్రథమాంధ్ర
భాగస్థులను వారివాడలోన

మలచినాడు శిల్పివలెను నిద్రాణమౌ
భరతజాతి నిదురమఱపుఁదట్టి
ఖడపమూనిగాంధి ఘనకీర్తిఁ గలవానిఁ
గన్నభూమి నీవుకావుమయ్య!

నా తండ్రీ! తిలకించుమీ జగతి నణ్వస్త్రాల పోటీలలో
గోతుల్ద్రవ్వ కోసన్ మహామదపు శ్రేష్ఠుల్వోలె శ్రీకొంటిరి
భీత క్రేంకుల గుండెలన్ని ప్రిదులై పోవంగ సామ్రాజ్యకాం
క్షాంతాత్మప్రియసిబంధమానసులు రక్షాబంధమున్ గట్టవే?

పర్జన్యము

ఎటుఁజూడన్ ధనమేప్రధానమయిపోయెన్ ధర్మమార్గాని కి
చ్చటఁ దావింతయు లేదు సత్కళలకా సత్కారమ్ము శూన్యమ్ము, ము
చ్చట వైశసన్ బరికింపఁ బోనమిట సౌజన్యమ్ము దౌర్జన్యమి
చ్చట తైతక్కలొనర్చెబో ప్రళయపర్జన్యమ్ము రప్పింతువా?

బంధుపక్షపాత భావాలు గీవాలు
పనికిరావటంచు పలుకు దొరకు
గుండెలోన బంధువుండు కన్పడుఁగాని
వానికొలముఁగాని వానిఁగనడు

ఎందుకు మానవాకృతిని నీతనిసృష్టి నొనర్చితోచిదా
నంద యెఱుంగగోరెద ననంతవిపత్తులమున్న వీనికా
నందమయ ప్రపంచము కనంబడునే? గిలిగింత పెట్టునే?
ఇందురహస్య మేమయిన నించుకనున్న దెరా! పరాత్పరా!

లుబ్ధాగ్రేసర సార్వభౌముడు దయాభూ! వాఁడపభ్రంశపు
శబ్దాల్వ్యాక్రాంతమ్ము ద్రవ్యమెటులో సంపాదనజేయు, వా
డబ్దమ్ముల్ గణియించబోవఁడు దరిద్రానీకముంగాంచుచో
నబ్ధిన్ జాలి శ్వసించువాఁడు మనుష్యుండా! న్యాయమింతేనయా?

పర్జన్యము

కవిగాఁబుట్టగరాదు పుట్టినత్రిలింగక్షోణి మధ్యమ్మునను
ద్భవమందంగనుగ్రాదు జాతులకు ముద్రిల్ వేయుదేశాన, స
త్కవికిఁ బువ్విడుగౌరవమ్ము కలదే? తాఁగుణ్యాలావణ్యపుఁ
గవనంబున్ రచియించువానిబ్రదుకన్నా; దుర్భరంబయ్యెడిన్

ఏనుచూడకపోవచ్చు గాని యెప్పు
డైన భువనముకుప్రింగి క్రిందైపఠించు
ననుతలంపు నాకున్నది యమరనాథ!
చివరగా నాదొకమాటగా సెప్పికొందు

నాహిందూభువనప్రశస్తి పుడమిఁ రాణించి, బాపూజీ స
త్యాహింసా పరిణద్ధసూత్రవితతుల్ వ్యాపించి సద్దిక్కులఁ
బాహాటమ్ముగ ప్రేమశాంత్యనిలముల్ బర్వఁ బురాజ్ఞాసపుఁ
మాహాత్మ్యమ్ము సముద్ధరింపుమిచటన్ మాంపాహి విశ్వేశ్వరా!

కాకినాడ : జార్జిప్రెస్ యందు ముద్రింపఁబడియె.